క్లుప్తంగా

సంప్రదాయం ఉట్టిపడేలా..



గురజాల : రంగవల్లులు మన సంప్రదాయాలకు ప్రతీక అని చింతలపూడి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు చింతలపూడి అశోక్ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో గల లక్ష్మీనరసింహ స్వామి వారి దేవాలయం వద్ద ట్రస్టు ఆధ్వర్యంలో సోషల్ మీడియా కాన్సెప్ట్‌పై ముగ్గుల పోటీలు గురువారం సాయంత్రం నిర్వహించారు. పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు వేసిన రంగవల్లులు చూపరులను ఆకట్టుకున్నాయి. మొదటి బహుమతి ఫ్రిజ్, రెండవ బహుమతి ఎల్ఈడీ టీవీ, మూడవ బహుమతి మిక్సీ అందించారు. కన్సొలేషన్ బహుమతులుగా చీరలు ఇచ్చారు. కార్యక్రమంలో చింతలపూడి చారిటబుల్ ట్రస్టు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

గురజాల : ప్రకృతి వ్యవసాయంపై ప్రతి రైతు మక్కువ చూపాలని జిల్లా అడిషనల్ డీపీఎం ప్రేమరాజు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రకృతి వ్యవసాయం కార్యాచరణ-2024 ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని గురజాల, దుర్గి, రెంటచింతల, మాచర్ల, వెల్దుర్తి మండలాల్లో 9,023 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి సారవంతమై అంతర పంటల విధానం అవలంబించడం వల్ల పంటలకు పురుగు, తెగుళ్ల ఉధృతి తగ్గుతుందన్నారు. అంతర పంటలు ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్సు పర్సన్ రామచంద్రన్, మండల సమాఖ్య ఏపీఎం అమర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇస్త్రీ పెట్టె అందజేత



దాచేపల్లి : నిరుపేద చేతి వృత్తిదారుడికి స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అండగా నిలిచారు. దాచేపల్లిలో నివాసం ఉంటున్న రజక సామాజిక వర్గానికి చెందిన ఎర్రబెల్లి నాసర్ ఆర్థిక పరిస్థితి బాగోకపోవటంతో బట్టలు ఇస్త్రీ చేసుకునేందుకు ఇస్త్రీ పెట్టె కావాలని ఎమ్మెల్యే కాసుని ఇటీవల కోరారు. వార్డు ఇన్‌చార్జిలు మహేష్‌యాదవ్, సైదారావు కూడా ఎమ్మెల్యే కాసుకి అతని ఆర్థిక పరిస్థితిని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే కాసు నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మునగా నిమ్మయ్య, వార్డు ఇన్‌చార్జిలు సైదారావు, మహేష్‌యాదవ్‌ల చేతుల మీదుగా గురువారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొప్పుల రామకృష్ణ, అక్కినపల్లి సత్యం, గరికపాటి సైదారావు పాల్గొన్నారు.

దుర్గి నూతన ఎస్‌ఐగా కోటయ్య



దుర్గి: పల్నాడు జిల్లా ఎస్పీ కె.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు దుర్గి పోలీసు స్టేషన్‌కు నూతన ఎస్‌ఐగా కోటయ్య నియమితులయ్యారు. పిడుగురాళ్ళ పట్టణ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కోటయ్య సాధారణ బదిలీల్లో భాగంగా దుర్గి స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ప్రస్తుత ఎస్‌ఐగా పనిచేస్తున్న ఎం.శివ జిల్లా క్రైమ్ బ్రాంచ్‌కి బదిలీ అయ్యారు. కాగా నూతన ఎస్ఐ కోటయ్య శనివారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

రెంటచింతల ఎస్‌ఐగా నారాయణరెడ్డి

రెంటచింతల: రెంటచింతల ఎస్‌ఐగా కేవీ నారాయణరెడ్డిని నియమిస్తూ పల్నాడు జిల్లా ఎస్పీ కె.రవిశంకర్ రెడ్డి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. నారాయణరెడ్డి ఇప్పటి వరకు వీఆర్‌లో ఉన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ జె.సామెల్ రాజీవ్‌కుమార్‌ను జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు.

ప్రమాదవశాత్తూ మహిళకు గాయాలు

గురజాల: ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకుని మహిళకు గాయాలయిన ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల ప్రకారం పట్టణంలోని ఆర్ అండ్ బీ బంగ్లా సమీపంలో నివాసం ఉంటున్న కె.సీతమ్మ గురువారం సాయంత్రం టీ కాచేందుకు గ్యాస్ పొయ్యి వెలిగించింది. ప్రమాదవశాత్తు సీతమ్మ చీరకు నిప్పంటుకుంది. ప్రమాదంలో సీతమ్మ శరీరానికి మంటలు వ్యాపించడంతో గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు వచ్చి మంటలను ఆర్పారు. క్షతగాత్రురాలిని 108 సహాయంతో గురజాల సీహెచ్‌సీకి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

ఉత్సాహంగా సాగుతున్న ఆడుదాం ఆంధ్రా

- ఆటల పోటీల్లో సత్తాచాటుతున్న క్రీడాకారులు
- హోరాహోరీగా తలపడుతున్న జట్లు

దాచేపల్లి : ఆడుదాం ఆంధ్రా ఆటల్లో భాగంగా గురువారం వాలీబాల్ పోటీలు జరిగాయి. కేసానుపల్లి గీతాగురుకులం క్రీడా ప్రాంగణంలో జరిగిన ఈ పోటీల్లో ఫైనల్‌కి కేసానుపల్లి, రామాపురం జట్లు చేరాయి. ఫైనల్‌కి చేరిన జట్ల క్రీడాకారులను ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, ఎంపీడీవో శోభారాణి పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందని, ప్రతి క్రీడాకారుడు ప్రతిభ చూపించి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాలని జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి కోరారు. అనంతరం జరిగిన వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌లో కేసానుపల్లి జట్టుపై 19-25, 14-25 తేడాతో రామాపురం జట్టు మండల స్థాయిలో విజేతగా నిలిచింది. అదే విధంగా కబడ్డీ పోటీల్లో గామాలపాడు జట్టుపై 17-29 తేడాతో దాచేపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఈ పోటీలను ఎంఈవో పినాకపాణి, పంచాయతీ కార్యదర్శి నాగెండ్ల రత్నం తదితరులు పర్యవేక్షించారు.



కబడ్డీ ఫైనల్ మ్యాచ్ ఆడుతున్న గామాలపాడు-దాచేపల్లి జట్లు



వాలీబాల్ పోటీలో తలపడుతున్న కేసానుపల్లి-రామాపురం జట్లు



సెమీఫైనల్‌కు చేరిన రెంటచింతల-3 సచివాలయం జట్టు

ఆడుదాం ఆంధ్రాతో యువతకు ఉజ్వల భవిష్యత్

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం రాష్ట్రంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతలో దాగిన ప్రతిభను గుర్తించి వారికి ఉజ్వల భవిష్యత్‌ను కల్పించడానికి ఒక మంచి అవకాశమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. గురువారం స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో మండలంలోని యువకులకు నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించి, ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ ఫైనల్ విజేతలను అభినందించి ఆమె మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెప్రాంతాలలో ప్రోత్సాహం లేక వెలుగులోకి రాని ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రపంచానికి పరిచయం చేయడానికి సీఎం జగన్ ఈ కార్యక్రమం తలపెట్టినట్లు తెలిపారు. క్రికెట్ పోటీలలో రెంటచింతల-2 జట్టుపై తుమ్మకోట టీం, మల్లవరం టీంపై రెంటచింతల-3 జట్టు, జెట్టిపాలెం జట్టుపై రెంటచింతల-1 టీం గెలుపొంది సెమీఫైనల్‌కు చేరుకున్నట్లు, శుక్రవారం ఉదయం రెంటాల, పాలువాయి జట్ల మధ్య మరో క్వార్టర్‌ఫైనల్ జరుగుతుందని అనంతరం రెండు సెమీఫైనల్, ఫైనల్ పోటీలు నిర్వహించనున్నట్లు పీఈటీ కత్తి రవి తెలిపారు. మండల స్థాయిలో జరిగిన బ్యాడ్మింటన్ ఫైనల్ పోటీలో రెంటాల జట్టుపై రెంటచింతల-1 జట్టు విజయం సాధించి నియోజకవర్గం స్థాయిలో నిర్వహించే పోటీలకు అర్హత సాధించినట్లు పీఈటీ బ్రహ్మయ్య తెలిపారు.

పోటీలను ఈవోపీఆర్డీ అనంత కోటేశ్వరరావు, కార్యదర్శి వెంకయ్య, పీఈటీలు బ్రహ్మం, కళ్యాణి, సుభాని, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

మేము సైతం..

పిడుగురాళ్లరూరల్: ఆడుదాం ఆంధ్రాలో పురుషులే కాదు మహిళలు కూడా క్రీడల్లో పాల్గొని తమ సత్తా చూపిస్తున్నారు. మండలంలోని జానపాడు, బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండల స్థాయి పోటీలు హోరాహోరీగా సాగాయి. దీనిలో భాగంగా క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడల్లో వివిధ గ్రామాల మధ్య పోటీలు నిర్వహించారు. గెలిచిన జట్లు మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి ఎంపికయ్యాయి. ఈ క్రీడలను ఎంపీడీవో కాశయ్య ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.



కబడ్డీ ఆడుతున్న మహిళలు

ఆసక్తిగా సాగుతున్న ఆటల పోటీలు

దుర్గి: గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలు ఆసక్తికరంగా మారాయి. గురువారం ముటుకూరు జెడ్పీహెచ్ స్కూల్ ఆవరణలో, దుర్గి చర్చి కాంపౌండ్‌లో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ ఏచూరి సాయిశంకర్, సర్పంచ్ గొంది నాసరయ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తోటకూర నాగేశ్వరరావు హాజరై పోటీలను ప్రారంభించారు. గ్రామ సచివాలయ స్థాయిలో విజేతగా నిలిచిన క్రికెట్ జట్ల మధ్య పోటీలు కొనసాగాయి. ముటుకూరు-2 జట్టు కోలగుట్ల జట్టుపై విజయం సాధించింది. బ్యాడ్మింటన్‌లో ముటుకూరు-1 జట్టు ముటుకూరు-2పై విజయం సాధించింది. దుర్గిలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయి పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.సమతావాణి, దుర్గి సర్పంచ్ రాయపాటి మాణిక్యం, ఏవో శివప్రసాద్, తేరాల సర్పంచ్ చౌకాల బ్రహ్మయ్య, పంచాయతీ సెక్రటరీ మాదూరి వెంకట్‌రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ కటకం రాంబాబు పాల్గొన్నారు.

ఇది అందరి ఆట..

పిడుగురాళ్ల: ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ప్రతి ఒక్కరు క్రీడా నైపుణ్యంతో ఆడాలని మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం ఆడుదాం ఆంధ్రా వాలీబాల్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఆటలను ప్రతి ఒక్కరు వారి ఆట తీరులో నైపుణ్యాన్ని పెంపొందించుకొని వారి ప్రతిభను బయటకు తీయాలని అన్నారు. ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సాధారణంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ముందుగా సర్వీస్ చేసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందితోపాటు పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆసక్తిగా సాగుతున్న ఆటల పోటీలు

దుర్గి: గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలు ఆసక్తికరంగా మారాయి. గురువారం ముటుకూరు జెడ్పీ హెచ్ స్కూల్ ఆవరణలో, దుర్గి చర్చి కాంపౌండ్‌లో మండల స్థాయి పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ ఏచూరి సాయిశంకర్, సర్పంచ్ గొంది నాసరయ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తోటకూర నాగేశ్వరరావు హాజరై పోటీలను ప్రారంభించారు. గ్రామ సచివాలయ స్థాయిలో విజేతగా నిలిచిన క్రికెట్ జట్ల మధ్య పోటీలు కొనసాగాయి. ముటుకూరు-2 జట్టు కోలగుట్ల జట్టుపై విజయం సాధించింది. బ్యాడ్మింటన్‌లో ముటుకూరు-1 జట్టు ముటుకూరు-2పై విజయం సాధించింది. దుర్గిలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయి పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.సమతావాణి, దుర్గి సర్పంచ్ రాయపాటి మాణిక్యం, ఏవో శివప్రసాద్, తేరాల సర్పంచ్ చౌకాల బ్రహ్మయ్య, పంచాయతీ సెక్రటరీ మాదూరి వెంకట్‌రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ రాజ్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ కటకం రాంబాబు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కొనసాగుతున్న ఆడుదాం ఆంధ్రా

కారెంపూడి: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడలు ఉత్సాహభరిత వాతావరణంలో గురువారం కొనసాగాయి. కారెంపూడి బ్రహ్మనాయుడు హైస్కూల్, గురుకుల పాఠశాల, పెద కొదమగుండ్ల జెడ్పీ హైస్కూల్లో పోటీలు జరుగుతున్నాయి. గురువారం కబడ్డీ, క్రికెట్ మండల స్థాయి పోటీలు జరిగాయి. మొత్తం నాలుగు జట్లు కబడ్డీలో పాల్గొనగా ఒప్పిచర్ల, గాదెవారిపల్లె జట్లు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. అలాగే 11 జట్ల మధ్య క్రికెట్ పోటీలు జరగగా నాలుగు జట్లు సెమీస్‌కు చేరాయి. అలాగే వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో మండల స్థాయి పోటీలు జరగాల్సి ఉంది. ఇదిలా ఉంటే క్రికెట్, కబడ్డీ పోటీలను ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని కొద్దిసేపు బ్యాటింగ్ చేసి అలరించారు. మండల క్రీడా కన్వీనర్ స్వర్ణరాజు, కారెంపూడి కార్యదర్శి కసిన్యానాయక్ క్రీడలను పర్యవేక్షిస్తున్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఏచూరి సాయిశంకర్



ఇది అందరి ఆట టీ షర్టులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



కారెంపూడిలో ఆడుదాం ఆంధ్రాకు విచ్చేసిన క్రీడాకారులు



కారెంపూడి జెడ్పీహైస్కూల్లో జరుగుతున్న కబడ్డీ పోటీ



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఏచూరి సాయిశంకర్

350 మందికి జగనన్న తోడు

రెంటచింతల: నిరుపేదలకు, చిరువ్యాపారులకు, చేతి వృత్తుల వారికి చేయూత నందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న జగనన్న తోడు పథకానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 350 మంది ఎంపికైనట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో లబ్ధిదారుల ఎంపిక వివరాలను పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలోని నిరుపేదలు, చిరువ్యాపారులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన చేతివృత్తుల వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు జగనన్న తోడు పథకం 8వ విడత నగదును సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ఒక్కొక్క లబ్ధిదారుకు రూ.10 వేల వడ్డీలేని రుణం మంజూరు చేయడం జరిగిందన్నారు.



ఎంపికైన లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

జ్యోతి దర్శనానికి అయ్యప్ప భక్త బృందం

పిడుగురాళ్ల: అయ్యప్ప స్వామి జ్యోతి దర్శనానికి పిడుగురాళ్ల నుంచి గంగమ్మ గుడి అయ్యప్ప స్వామి భక్త బృందం గురువారం బయలు దేరారు. గంగమ్మ తల్లి దేవాలయంలో అయ్యప్ప స్వాములందరు ఇరుముళ్లు కట్టుకొని ప్రత్యేక వాహనంలో జ్యోతి దర్శనానికి బయలుదేరారు. వీరు మకర సంక్రాంతి రోజున జ్యోతిని దర్శించుకోనున్నారు.

ధనుర్మాస విశేష పూజలు



నకరికల్లు: ధనుర్మాసం సందర్భంగా స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం విశేషపూజలు చేశారు. అర్చకులు కొడవటిగంటి మధుసూధనాచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలోని శ్రీ ఆదిలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనర్సింహస్వామి వార్లను, గోదాదేవి సమేత రంగానాయకులు స్వామివార్లను సీతారామస్వామివార్లను విశేషంగా అలంకరించారు. ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేశారు.

లబ్ధిదారుల మన్ననలు అందుకుంటున్న వలంటీర్లు



ఇనుపరాజుపల్లెలో పింఛన్ అందజేస్తున్న పలువురు నాయకులు



దివ్యాంగురాలికి పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్

కారెంపూడి: మండలంలో పెంచిన రూ.3వేల పింఛన్ల పంపిణీ పింఛన్‌దారుల ఆనందోత్సాహాల మధ్య కొనసాగుతోంది. పింఛన్‌దారులు ఇంటి వద్ద లేకున్నా వేరే గ్రామాలలో ఉన్నా వారి వద్దకే వెళ్లి పింఛన్ అందిస్తున్నారు. హాస్పిటల్లో చికిత్సపొందుతూ రాలేని పరిస్థితిలో ఉన్న ఇద్దరి చెంతకు గురువారం వెళ్లి వారికి వలంటీర్లు పింఛన్ పంపిణీ చేశారు. గాదెవారిపల్లె మాజీ సర్పంచ్ బైరెడ్డి వెంకటేశ్వరరెడ్డి(కొండలు) నరసరావుపేట హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంటే ఆయన వద్దకు వెళ్లి వలంటీర్ శ్రీనివాసరావు పింఛన్ పంపిణీ చేశారు. అదే విధంగా పేటసన్నెగండ్ల గ్రామ వలంటీర్ జవ్వాజి బాలరాజు మిరియాలగూడలో ఉంటున్న దివ్యాంగురాలు కొనకంచి జ్యోతి వద్దకు వెళ్లి పింఛన్ అందించారు. దీంతో ఆ దివ్యాంగురాలు వలంటీర్‌కు నమస్కరించి జగనన్న చల్లగా ఉండాలని దీవించింది. అదే గ్రామానికి చెందిన వలంటీర్ బత్తుల వెంకటేశ్వర్లు గుంటూరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వెన్నెలగంటి గిరిధర్‌కు పింఛన్ అందించాడు. ఇదిలా ఉంటే ఇనుపరాజుపల్లె గ్రామంలో పింఛన్ల పంపిణీ కొనసాగుతోంది.

పల్లెల్లో ముందుగానే సంక్రాంతి

- పెన్షన్ పెంపు మాట నిలబెట్టుకున్న సీఎం జగన్
- అవ్వాతాతల మోములో వికసిస్తున్న చిరునవ్వులు
- నియోజకవర్గంలో 44,541 మందికి రూ.13కోట్లకు పైగా

గురజాల/పిడుగురాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేర్చుకుంటూ వస్తున్నారు. ఇందులో భాగంగానే పింఛన్‌లు ప్రతి ఏడాది పెంచుకుంటూ రావటంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతి నెలా ఒకటవ తేదీన మాకు పండుగలాగే ఉంటుందని పింఛన్ లబ్ధిదారులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా పింఛన్ రూ.2,000 నుంచి రూ.3,000కు పెంచారన్నారు. గురజాల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 44,541 మంది పింఛన్ పొందుతున్నారు. ఇందుకు గాను ప్రభుత్వం ప్రతి నెలా రూ.13,36,23,000 విడుదల చేస్తుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా కొంతమంది అర్హులను గుర్తించి వారికి కూడా పింఛన్ అందించే విధంగా చర్యలు చేపడుతున్నారు. అర్హత ఉంటే చాలు ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తున్నారు.



పింఛన్ అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, వలంటీర్లు



పిడుగురాళ్ల పట్టణంలోని 26వ వార్డులో పింఛన్ నగదును చూపిస్తున్న లబ్ధిదారులు

నియోజకవర్గంలో పింఛన్ వివరాలు ఇలా..

మండలం	లబ్ధిదారులు	పింఛన్ నగదు (రూ..నెలకు)
గురజాల	10,011	3,00,33,000,
దాచేపల్లి	10,500	3,15,00,000
మాచవరం	7,613	2,28,39,000
పిడుగురాళ్ల పట్టణ	6,917	2,07,51,000
పిడుగురాళ్ల రూరల్	9,500	2,85,00,000

ప్రతి నెలా ఆనందంగా ఉంది..



ప్రతి నెలా ఆనందంగా ఉంది. గతంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్లి రోజుల తరబడి వేచి చూసి పింఛన్ తీసుకునే వాళ్లం, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి మా ఇంటి వద్దకే పింఛన్ తీసుకువచ్చి ఇచ్చే విధంగా చర్యలు చేపడట్టం ఆనందంగా ఉంది. గతంతో పోల్చితే ప్రస్తుతం పింఛన్ బాగుంది.

– సోమసాని మాలచ్చమ్మ, అంబాపురం,

జగన్‌కు రుణపడి ఉంటాం..



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచుతున్నారు. సీఎం వైఎస్ జగన్‌కు రుణపడిఉంటాం. పింఛన్ రూ.3వేలు అందించి మాకు భరోసా కల్పించి మాలో ధైర్యాన్ని నింపుతున్నాడు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ ప్రకారమే పింఛన్ అందించి అందరి దీవెనలు పొందుతున్నాడు. పింఛన్ డబ్బులు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.

– కసుకుర్తి అంతోరమ్మ, అంబాపురం

తండ్రికి మించిన తనయుడిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి అండగా నిలబడ్డారు. వారి తండ్రి కూడా పేదల పక్షపాతిగా నిలబడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడ్డాడు. పింఛన్లు పెంచి వృద్ధులకు, వితంతువులకు, వికలాంగుల కష్టాల తీరుస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం.

– అల్లూరి సాంబశివరావు, వికలాంగుడు

ఎంతో మందికి అండగా జగన్..



ఎంతో మందికి అండగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారు. గతంలో పింఛన్ తీసుకోవాలంటే నరకం కనిపించేది. కానీ నేడు మాత్రం ఇంటివద్దకే వలంటీర్ వచ్చి పింఛన్ ఇవ్వడం బాగుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదికాలాలపాటు బాగుండాలి. ఎంతో మంది వృద్ధుల ఆశీర్వచనాలు జగన్‌కు ఉంటాయి. రూ.3000లు ఖర్చులకు ఉపయోగపడుతున్నాయి.

– కసుకుర్తి పుల్లమ్మ, అంబాపురం

అంబేడ్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టండి



డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది

పిడుగురాళ్ల: నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు, జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నారని పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కమూడి సుందరరావు, కాంట్రగుంట శ్రీనివాసరావులు అన్నారు. పట్టణంలోని 7వ సచివాలయం పరిధిలోని వడ్డెరకాలనీలో సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా విజయవాడలోని స్వరాజ్ మైదానంలో నిర్మించిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రారంభించనున్న సందర్భంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించటం జరిగిందని తెలిపారు. సచివాలయ ఉద్యోగులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు బంకా జాకబ్ రాజు, కుక్కమూడి ఏలియ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.